


అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్‌సన్ చేత

# రక్షకుని కోసం సమయమును తీసుకొనుట

మరొక క్రిస్టమస్ కాలము మన మీదకు వచ్చింది మరియు దానితోపాటు క్రొత్త సంవత్సరము యొక్క ఆరంభము. కేవలము నిన్ననే మనము రక్షకుని యొక్క పుట్టుకను జరుపుకొని మరియు తీర్మానములను చేయుచున్నట్లుగా కనబడుచున్నది.

ఈ సంవత్సరమునకు మన తీర్మానముల మధ్య, మన జీవితాలు మరియు మన హృదయాలలో రక్షకుని కొరకు సమయాన్ని తీసుకొనుటకు మనము తీర్మానించుకున్నామా? అటువంటి తీర్మానముతో ఇప్పటివరకు మనము ఎంత విజయవంతంగా ఉన్నప్పటికిని, మనమందరం ఇంకా బాగా చేయాలని కోరతామని నా నమ్మకము. మన ప్రయత్నాలను పరీక్షించి మరియు క్రొత్తదిగా చేయుటకు ఈ క్రిస్టమస్ సమయము పరిపూర్ణమైన సమయము.

మన తీరికలేని జీవితాలలో, మన ఆసక్తి కొరకు పోటీపడే అనేక మిగిలిన విషయాలతోపాటు, మన జీవితాలలోనికి మరియు మన గృహాలలోనికి క్రీస్తును తెచ్చుటకు మనము స్పృహగల, ఒడంబడికగల ప్రయత్నము చేయుట ఆవశ్యకమైనది. తూర్పునుండి జ్ఞానులైన మనుష్యుల వలె, మనము ఆయన నక్షత్రముపై స్థిరముగా ఉంచి మరియు "ఆయనను పూజించుటకు వచ్చుట," మనకు ముఖ్యమైనది.

కాలము యొక్క తరముల గుండా, యేసు నుండి సందేశము ఒకేవిధంగా ఉన్నది. గలిలయ సముద్ర తీరముల వద్ద పేతురు మరియు ఆంద్రెయకు, ఆయన చెప్పాడు, "నన్ను వెంబడించుము."[2] ఫిలిప్పుకు అదే పిలుపు వచ్చింది, "నన్ను వెంబడించుము."[3] ఆచారముల వద్ద కూర్చొన్న లేవియునికి అదే ఉపదేశము వచ్చింది, "నన్ను వెంబడించుము."[4] మరియు మీకు, నాకు మనము కేవలము వినిన యెడల, అదే ప్రకటించే ఆహ్వానము వస్తుంది: "నన్ను వెంబడించుము."[5]

నేడు ఆయన అడుగుజాడలను మనము అనుసరించినప్పుడు, మరియు ఆయన మాదిరిని మనము అనుసరించినప్పుడు, ఇతరుల జీవితాలను దీవించు అవకాశములను మనము కలిగియుంటాము. మనల్ని మనము ఇచ్చివేయమని యేసు మనల్ని ఆహ్వానిస్తున్నారు: "ఇదిగో, సమ్మతిగల హృదయము మరియు మనస్సు ప్రభువుకు అవసరము."[6]

ఈ క్రిస్టమస్‌కు మీరు సేవ చేయాల్సిన వారెవరైనా మీకున్నారా? మీ దర్శనము ఎదురుచూచు ఒకరున్నారా?

సంవత్సరాల క్రితం ఒక వృద్ధురాలైన విధవరాలి గృహము వద్ద ఒక క్రిస్టమస్ పిలుపుకు నేను చెల్లించాను. నేను అక్కడుండగా, డోరు బెల్లు మోగింది. తలుపు వద్ద

చాలా తీరికలేని, ప్రసిద్ధి చెందిన ఒక వైద్యుడు నిలబడియున్నాడు. అతడు పిలవబడలేదు; బదులుగా, అతడు ఒంటరిగా ఉన్న ఒక రోగిని చూడాలని ప్రేరేపించబడినట్లు అతడు భావించాడు.

ఈ సమయమందు, పరిమితమైన వారి హృదయాలు ఒక క్రిస్టమస్ దర్శనము కొరకు ఆపేక్షిస్తాయి. ఒక క్రిస్టమస్ దినము ఒక కేర్ సెంటరును దర్శించుచుండగా, నేను కూర్చొని ఐదుగురు వృద్ధులైన స్త్రీలతో మాట్లాడాను, వారిలో పెద్దవారికి 101 సంవత్సరాలు. ఆమె అంధురాలు, అయినప్పటికిని ఆమె నా స్వరము గుర్తించగలదు.

"బిషప్పు, మీరు ఈ సంవత్సరం కాస్త ఆలస్యంగా వచ్చారు!" ఆమె అడిగింది. "మీరిక ఎన్నడూ రారని నేను అనుకున్నాను."

కలిసి మాకు అద్భుతమైన సమయము కలిగియున్నాము. అయినప్పటికిని, ఒక రోగి, కిటికీ బయటకు ఆపేక్షగా చూసి, "ఈ రోజు నా బాబు నన్ను చూడటానికి వస్తాడని నాకు తెలుసు," అని మరలా మరలా చెప్పసాగింది. అతడు వస్తాడా అని నేను ఆశ్చర్యపడ్డాను, ఎందుకనగా అతడు ఎన్నడూ పిలవని మిగిలిన క్రిస్టమస్ కాలములున్నాయి.

ఈ సంవత్సరము సహాయము చేయు హస్తము, ప్రేమగల హృదయము, మరియు సమ్మతించు ఆత్మ ఇచ్చుటకు, మరొక మాటలో మన రక్షకుని చేత ఏర్పరచబడిన మాదిరిని అనుసరించుటకు మరియు మనము సేవ చేయాలని ఆయన కోరినట్లుగా సేవ చేయుటకు ఇంకా సమయమున్నది. మనము ఆయనకు సేవ చేసినప్పుడు, పాతకాలపు సత్రపు యజమాని చేసినట్లుగా,[7] మన జీవితాలలో ఆయనకు సమయమిచ్చుటకు మరియు మన హృదయాలలో ఆయనకు గది ఇచ్చుటకు, మన అవకాశమును మనము కోల్పోము.

పొలములో నిలిచియున్న గొఱ్ఱెల కాపరులకు దూతల యొక్క సందేశము కలిగియున్న అద్భుతమైన వాగ్దానమును మనము గ్రహిద్దామా: "మహా సంతోషకరమైన సువర్తమానమును నేను మీకు తెలియజేయుచున్నాను. . . . రక్షకుడు, ఈయనే ప్రభువైన క్రీస్తు"?[8]

క్రిస్టమస్ రోజున బహుమానములను మనము ఇచ్చుపుచ్చుకొనినప్పుడు, మన రక్షకుడు మరియు విమోచకుని యొక్క వరము, నిత్య జీవమును మనము కలిగియుండునట్లు, సమస్త వరములన్నిటికంటె గొప్పదైన వరము — మనము గుర్తుంచుకొని, అభినందించి, మరియు పొందెదముగాక.

"ఏలయనగా ఒక మనుష్యునికి ఒక వరము దయచేయబడి, మరియు అతడు దానిని పొందని యెడల, అతనికి ఏమి ప్రయోజనము కలిగించును? ఇదిగో, అతడు తనకు ఇవ్వబడిన దానియందు సంతోషించడు, లేక వరము ఇచ్చిన దాత అతడియందు సంతోషించడు."[9]

మనము ఆయనను వెంబడించి, ఆయనను సేవించి, ఆయనను గౌరవించి మరియు మన జీవితాలలో మనకు ఆయన వరములను స్వీకరించెదముగాక, ఆవిధంగా మనము తండ్రియైన లీహై మాటలలో, "ఆయన ప్రేమ యొక్క బాహువులలో శాశ్వతంగా చుట్టబడియుంటాము."[10]

**వివరణలు**

1. మత్తయి 2:2.
2. మత్తయి 4:19.
3. యోహాను 1:43.
4. మత్తయి 9:9.
5. సిద్ధాంతము మరియు నిబంధనలు 38:22.
6. సిద్ధాంతము మరియు నిబంధనలు 64:34.
7. లూకా 2:7 చూడుము.
8. లూకా 2:10–11.
9. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:33.
10. 2 నీఫై 1:15.

---

**ఈ సందేశము నుండి బోధన**

"మన జీవితాలలోనికి మరియు మన గృహాలలోనికి క్రీస్తును తెచ్చుటకు మనము స్పృహగల, ఒడంబడికగల ప్రయత్నము చేయుటకు" అధ్యక్షులు థామస్ మాన్‌సన్ మనల్ని పిలచుచున్నారు. వ్యక్తిగతంగా మరియు కుటుంబముగా ఈ స్పృహగల ప్రయత్నమును వారు ఎలా చేయగలరో మీరు బోధించు వారితో చర్చించుటకు ఆలోచించుము. ఈ క్రిస్టమస్ దినమున వారు దర్శించగల లేక సేవ చేయగల లేక ఒక ప్రత్యేక వ్యక్తిని గూర్చి ఆలోచించమని వారిని అడుగుటకు మీరు ఆలోచించవచ్చు. "ఈ సంవత్సరము సహాయము చేయు హస్తము, ప్రేమగల హృదయము, మరియు సమ్మతించు ఆత్మ ఇచ్చుటకు, మనకింకా సమయమున్నది."

పరిశోధించవచ్చు. ఈ విషయాలను మీరు అధ్యయనము చేసిన తరువాత, ఈ ప్రాంతాలలో మీరు బలపరచుకొనగల విధానములను గూర్చి మీరు ఆలోచించవచ్చు మరియు ఆవిధంగా చేయుటకు లక్ష్యములను ఉంచవచ్చు.

## యువత

# క్రిస్టమస్ సమయమందు సేవ చేయు విధానములు

ప్రత్యేకంగా క్రిస్టమస్ సమయమందు, కేర్ సెంటర్లలో ఉన్న వారిని మరియు వృద్ధులను దర్శించుటకు అధ్యక్షులు మాన్‌సన్ సమయాన్ని తీసుకొన్నారు. అక్కడ కొందరు, ఎప్పటికీ రాని సందర్శకుల కోసం కేవలం ఆశిస్తుండగా, కొందరు వారిని చూడటానికి వచ్చిన వారి వలన సంతోషంగా ఉన్న వారిని ఆయన గమనించాడు. ఎవరో ఒకరి కొరకు వేచియుండు జనులున్నారు—ఈ క్రిస్టమస్ దినమున, మీరు ఎవరో ఒకరిగా ఉండవచ్చు.

ఈ క్రిస్టమస్ ఏ ఒక్కరు ఒంటరిగా భావించనట్లు నిశ్చయపరచుటకు మీరు సహాయపడగల కొన్ని విధానముల జాబితా క్రిందున్నది. ఈ సమయమందు మీ సమాజమును మీరు సమీపించగల ఎక్కువ విధానములను గూర్చి ఆలోచించుటకు స్వేచ్ఛగా భావించుము. "మీరు దర్శించాలని ఎదురుచూచు వారున్నారా?"

- మిషనరీలకు పంపుటకు మరియు మీ వార్డు లేక బ్రాంచిలో వృద్ధులైన సభ్యులకు క్రిస్టమస్ కార్డులను తయారు చేయుము.
- స్థానిక సమాజ నిర్మాణము స్వచ్ఛంధగా పనిచేయుము.
- మీ స్నేహితులు మరియు పొరుగువారికి క్రిస్టమస్ బహుమానములుగా మోర్మన్ యొక్క గ్రంథ ప్రతులను ఇవ్వుము.
- మీ వార్డు లేక కుటుంబములో వృద్ధులైన జనులను దర్శించుము.
- మీ పొరుగువారికి ఇచ్చుటకు విందులను తయారు చేయుము.

## పిల్లలు

# వెలుగును వెంబడించుము

యేసు పుట్టిన తరువాత, జ్ఞానులు ఆయనకు బహుమానములు తెచ్చారు. ఆయనను కనుగొనుటకు వారు ఆకాశములో ఒక క్రొత్త, ప్రకాశవంతమైన నక్షిత్రమును వెంబడించారు. ఈ క్రిస్టమస్ యేసుకు మీరు ఏ బహుమానములను ఇవ్వగలరు?

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, December* యొక్క అనువాదము Telugu 12592 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసుక్రీస్తు యొక్క దైవిక లక్షణాలు: కనికరము మరియు దయ

*ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. రక్షకుని యొక్క జీవితము మరియు పాత్రలను గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, చూడుము reliefsociety.lds.org వెళ్ళండి.*

***రక్షకుని యొక్క దైవిక లక్షణాలను వివరించు దర్శించు బోధించు సందేశముల పరంపర యొక్క భాగమిది.***

"లేఖనములందు, కనికరము అనగా శబ్దార్థ ప్రకారం 'భరించుట.' మరొకరి కోసం సానుభూతి, జాలి, మరియు కనికరమును చూపుట అని కూడ దాని అర్ధము."[1]

"కనికరముగల చింతకు అనేక మాదిరులను యేసు మనకిచ్చారు," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు. "బేతస్ద కొలను వద్ద వికలాంగుడైన మనుష్యుడు; వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ; యాకోబు బావి వద్ద స్త్రీ; యాయీరు కుమార్తె; మరియ మరియు మార్త యొక్క సహోదరుడు–ఒక్కొక్కటి యెరికో రోడ్డుపై అత్యవసర స్థితిని సూచించును. ప్రతిఒక్క దానికి సహాయము అవసరము.

"బేతస్ద కొలను వద్ద వికలాంగుడైన మనుష్యునితో, యేసు చెప్పాడు, 'నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుము.' పాపియైన స్త్రీ కి ఈ సలహా వచ్చెను, 'నీవు వెళ్ళి ఇక పాపము చేయకుము.' నీటిని చేదుకొనుటకు వచ్చిన ఆమెకు సహాయపడుటకు ఆయన 'నిత్యజీవమునకై వానిలో ఊరెడు నీటి బుగ్గను' ఇచ్చెను. చనిపోయిన యాయీరు కూమార్తెకు ఈ ఆజ్ఞ వచ్చింది, 'చిన్నదానా లెమ్ము,' సమాధి చేయబడిన లాజరుకు, 'బయటకు రమ్ము.'

"రక్షకుడు ఎల్లప్పుడు కనికరము కొరకు అపరిమితమైన పరిమాణమును చూపాడు. . . . మన హృదయాల ద్వారమును మనము తెరుద్దాం, ఆలాగున నిజమైన కనికరము యొక్క జీవముగల మాదిరి — ఆయన — ప్రవేశించును."[2]

### *అదనపు లేఖనాలు*

కీర్తన 145:8; జెకర్యా 7:9; 1పేతురు 3:8; మోషైయ 15:1, 9; నీఫై 17:5–7

### *లేఖనములనుండి*

"మా 17 సంవత్సరాల కుమార్తె ప్రక్కన నా భర్త మరియు నేను కూర్చొని ఆమె ప్రాణము కోసం వేడుకున్నాము," ఉపశమన ప్రధాన అధ్యక్షత్వములో రెండవ సలహాదారిణి లిండా ఎస్. రీవ్స్ చెప్పారు. "లేదు, జవాబు, కాని . . . మా విచారములందు (రక్షకుడు) మా కోసం కనికరము భావిస్తున్నాడని . . . మేము తెలుసుకోగలిగాము."[3]

"రక్షకుని జీవితమునుండి నా ప్రియమైన వృత్తాంతాలలో ఒకటి లాజరు యొక్క వృత్తాంతము. 'యేసు మార్తను ఆమె సహోదరిని లాజరును ప్రేమించెను.'"[4] లాజరు రోగియై ఉన్నప్పుడు, యేసుకు వర్తమానము పంపబడింది, కాని ఆయన వచ్చినప్పుడు లాజరు అప్పటికే చనిపోయాడు. మరియ యేసు వద్దకు పరుగెత్తి, ఆయన పాదములమీద పడి, ఏడ్చెను. మరియ ఏడ్చుచుండుట చూచినప్పుడు, "ఆయన ఆత్మలో మూలుగుచు, . . . కన్నీళ్లు విడిచెను" (యోహాను 11:33, 35).

"ఇది మన ఆజ్ఞ. మనకై మనము భావించాలి మరియు చూడాలి, తరువాత పరలోక తండ్రి యొక్క పిల్లలందరికి సహాయపడాలి, మరియు మన రక్షకుడు మన పాపములను మాత్రమే తనపై తీసుకొనలేదు కాని మన నొప్పులు, మన బాధ మరియు శ్రమలు కూడ మనపై తీసుకొన్నారు ఆవిధంగా మనము ఎలా అనుభవిస్తున్నాము మరియు మనల్ని ఎలా ఆదరించాలో ఆయన తెలుసుకొనగలడు.

**వివరణలు**


1. Guide to the Scriptures, “Compassion.”
2. Thomas S. Monson, “The Gift of Compassion,” *Liahona,* Mar. 2007, 4–5, 8.
3. Linda S. Reeves, “The Lord Has Not Forgotten You,” *Liahona*, Nov. 2012, 120.
4. Linda S. Reeves, “The Lord Has Not Forgotten You,” 118.
5. Linda S. Reeves, “The Lord Has Not Forgotten You,” 120.


## *దీనిని ఆలోచించుము*

మీ కనికరము చేత ఎవరు దీవించబడతారు?

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, December 2015* యొక్క అనువాదము, Telugu. 12592 421.